ong-5_ong-5.qxd 1/19/2026 12:01 AM Page 1



## పేర్నమిట్టలో ఎన్టీఆర్‌కు సీనియర్ టీడీపీ నేత రుద్రయ్య ఘన నివాళులు

**సంతనూతలపాడు, జనవరి 18, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలో ఆదివారం నాడు జరిగిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకల్లో భాగంగా ఎన్టీఆర్ విగ్రహానికి సీనియర్ టీడీపీ నేత కురువృద్దులు సిరివరపు రుద్రయ్య చౌదరి, సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభ్యున్నతకు ఎనలేని కృషి చేసిన ఎన్టీఆర్ సేవలపై రుద్రయ్య చౌదరి, హరిబాబులు కొని యాడారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర అభ్యున్నతకు నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విశిష్ట కృషి చేస్తున్నారని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో పేర్నమిట్ట టీడీపీ క్లస్టర్ ఇన్చార్జి పత్తిపాటి వెంకటేశ్వరరావు, 41 డివిజన్ టీడీపీ అధ్యక్షులు సిరివరపు కృష్ణ చైతన్య, పేర్నమిట్ట సొసైటీ డైరక్టర్ పత్తిపాటి శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ వాసేపల్లి వెంకటే శ్వరరెడ్డి, టీడీపీ నాయకులు ఈదర విష్ణువర్ధన్, కొండగుంట సురేష్, మాదాసు సుబ్బయ్య, పోతి నేని శ్రీనివాసరావు, గద్దం సుబ్బారావు, సీహెచ్ ఆదిశేషు, కే.మహేష్, కే.వెంకటేశ్వర్లు తదిరులు ఈ కార్యక్రమంలో పాల్గొనిఎన్టీఆర్‌కు నివాళులర్పించారు.అనంతరం అన్నదాన వేడుకలు నిర్వహించారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు

**అద్దంకి, జనవరి 18, ప్రభాతవార్త**



స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఉత్తర అద్దంకి కాకాని పాలెం మండపం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంకు నందమూరి కళాపరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించారు. అనంతరం బచ్చుల వాసు, అరిగల నాగరాజు, ఎర్రాకుల రామాంజనేయులు, షేక్ మహబూబ్, షేక్ కాసిం ల చేత జెండా ఆవిష్కరణ చేయించారు. నందమూరి కళాపరిషత్ అద్దంకి.ఆధ్వర్యంలో అన్నగారి జండా లో కార్మికులు, కర్షకులు శ్రామికుల చిహ్నం కు గుర్తుగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికు రాలు తెలగ తోటి శారద, నరిశెట్టి విజయ్, షేక్ మీరా లను సన్మానించారు. నూతన వస్త్రములు తో పాటు ఎన్టీఆర్ మెమెంటో ను బహుకరించారు. చెన్నుపాటి వీరాంజనేయులు, చేబ్రోలు వెంకటసుబ్బయ్య, గోవాడ శ్రీకాంత్ లు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో నాగినేని రామకృష్ణ, కరి పరమేష్, కాకాని అశోక్, అరిగల నాగరాజు, సంధి రెడ్డి శ్రీనివాసరావు, కాకాని లక్ష్మీ నాగేశ్వరమ్మ, సింగు సుబ్బాయమ్మ, సంధిరెడ్డి రమేష్, గార్లపాటి శ్రీనివాసరావు, మురకొండ శ్రీధర్, పసుమర్తి కోటయ్య,ఆర్టీసీ చిన్న, చప్పిడి వీరయ్య, మల్లాది శ్రీనివాసరావు, నర్రా సుధాకర్, నరేంద్ర, వలి, రామాంజనేయులు, శివకృష్ణ, లక్ష్మణ, హరిబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## ముగ్గులు, ఆటల పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ

**సంతనూతలపాడు, జనవరి 18, ప్రభాతవార్త**



సంక్రాంతి సంబరాలలో భాగంగా సంతనూతలపాడు మండల కేంద్రం లోని జెండా చెట్టు వీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో గత వారం రోజులుగా రెడ్డిగారిబజార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గులు, ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథులుగా సంతనూతలపాడు జెడ్పిటీసీ దుంపా రమణమ్మ,ఎముకలు కీళ్ళ వైద్య నిపుణులు మరియు సాయి శశిని హాస్పిటల్స్ అధినేత కో ఫౌండర్ ఆఫ్ ఉపాస్ హాస్పిటల్ గోనుగుంట్ల ఉమా పతి, గైనకాలజిస్ట్, ప్రసూతి వైద్య నిపుణులు తెళ్ళ కిరణ్మయి,బీవీ రాజు ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ వెన్నపూస కృష్ణ రెడ్డి,ఎమ్మెస్సార్ కాలేజ్ చీమకుర్తి ప్రిన్సిపాల్ వెన్నపూస శివారెడ్డి, స్థానిక ఎమ్మెస్సార్ కళాశాల ప్రిన్సిపాల్ డి.వి.రమణారెడ్డి, దేవానందం కాన్వెంట్ మాస్టారు, పాస్టర్ తెళ్ళ నిక్సన్, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు వేమా నాగమణి, రిటైర్డ్ హెచ్ఎం. పి. పి.శ్రీని వాస్ పాల్గొని మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ముందుగా జెండా చెట్టు వీరాంజనేయ స్వామికి పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు దుంపా అజయ్ కుమార్ రెడ్డి, దుంపా మోనిక, దుంపా సుప్రియ,దుంపా అంజలి, క్రిష్టిపాటి సాయికృష్ణ రెడ్డి, శీలం అయ్యప్ప రెడ్డి,శీలం యశ్వంత్ రెడ్డి,ఆరుమూళ్ళ బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

## ముప్పవరంలో ఉచిత శంకర్ నేత్ర వైద్య శిబిరం

- 174 మందికి వైద్య పరీక్షలు 71 మందికి ఆపరేషన్లు కై సిఫార్స్

**జె. పంగులూరు జనవరి 18 ప్రభాతవార్త**



నిరుపేదలకు నేత్ర చికిత్స సేవలు అందించటంలో అగ్రస్థానాన్ని దక్కించుకొన్న శంకర్ నేత్ర వైద్యశాలేని రోటరీ క్లబ్ అధ్యక్షులు బత్తుల వీరనారాయణ అన్నారు. మండలంలోని ముప్పవరం గ్రామంలోని పంచాయితీ ఆఫీసు ప్రక్కనగల సొసైటీ కార్యాలయంలో ఉచిత శంకర్ నేత్ర వైద్య శిబిరాన్ని పంగులూరు రోటరీ క్లబ్ అధ్యక్షులు బత్తుల వీరనారాయణ, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ అధ్యక్షుడు గరిమిడి జగన్మోహన్ రావు సంయుక్తంగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పంగులూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు బత్తుల వీరనారాయణ మాట్లాడుతూ పలు గ్రామాలలో ఎంతోమంది నిరుపేదలకు నేత్ర వైద్యశాల శిబిరాల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించి కళ్ళకు చూపులు అందించటం ద్వారా తన వారులను చూడటం తో పాటు ప్రపంచాన్ని, ప్రకృతి అందాన్ని చూచే భాగ్యాన్ని కల్పిస్తున్నార న్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఉచిత శంకర్ నేత్ర వైద్యశాల శిబిరంలో డాక్టర్ నలిన్ 174 మందికి అన్ని రకాల కంటి వైద్య పరీక్షలు నిర్వహించారని, వీరిలో 71 మందికి ఆపరేషన్లు కొరకు పెదకాకాని శంకర్ నేత్ర వైద్యశాలకు చికిత్సల కోసం సిఫార్సు చేశామన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించుకున్న వారికి ఉచిత మందులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జాగర్లమూడి వారి పాలెం సొసైటీ అధ్యక్షులు అల్లనేని బ్రహ్మానందం, మాజీ జెడ్పిటిసి సభ్యులు కె. వెంకట సుబ్బారావు, కొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారణజన్ముడు ఎన్టీఆర్: ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్

**చీమకుర్తి, జనవరి 18, ప్రభాతవార్త**



పేద ప్రజలను ఆదుకోవడానికి తెలుగుదేశం పార్టీని స్థాపించి, తమ జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎం విజయకుమార్ అన్నారు. విశ్వ విఖ్యాత నట సార్వ భౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతినీ చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ముందుగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి కొత్త సినిమా హాలు సెంటర్ సంస్మరణ సభ మరియు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ్ కుమార్ విచ్చేశారు. బిఎన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్లో సినిమాల నుండి రాజకీయాల్లో ప్రవేశించి తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టాడు అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల వారికి అన్ని రంగాలలో వ్యవస్థలలో సముచిత స్థానం కల్పించి, రాజకీయాలలో ఒక కొత్త ఒరవడి సృష్టించారని, ఎన్టీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు గొప్ప వ్యవస్థ, గొప్ప చరిత్ర అని ఆయన ఉన్నతిని తెలియజేశాడు. ఎన్టీఆర్ ఆశయ సాధన దిశగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ బలోపేతం చేశారని, పార్టీ ఎంత పటిష్టంగా ఉందో చెప్పేటందుకు 2024 ఎన్నికలు ఉదాహరణ అని, రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పాలనలో అభివృద్ధిలో పరుగులు పెడుతుందని తెలియజేశారు. పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ తమ సినీ మరియు రాజకీయ ప్రస్థానంలో ప్రవేశపెట్టిన సంస్కరణల గూర్చి వారి వారి సందేశం ఇచ్చారు. అభిమానుల కోసం భారీగా అన్నదాన కార్యక్ర మం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మద్దిపాడు ఏఎంసీ చైర్మన్ మన్నం రాజే శ్వరి ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షుడు గొల్లపూడి సుబ్బారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, యూనిట్ ఇన్చార్జులు కాట్రగడ్డ రమణయ్య, యడ్లపల్లి రాంబ్రహ్మం, కందిమల్ల గంగారావు, సిద్దా సుధాకర్, సూరంపల్లి హనుమంతరావు, గొల్లపూడి రమాదేవి కోటేశ్వరరావు, గంగుల శివ పార్వతి, తోపూరి సుజాత, అవనిగడ్డ శేషయ్య, గోగినేని శ్రీను, రఫి , హిదు, యడ్లపల్లి సురేష్, ఉన్నం మురళి, అశోక్, జాకీర్, భిక్షాల్, గొల్లపూడి శ్రీనివాసరావు,మండల సెక్రెటరీ కొండలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక **వార్త**

## చంద్రమోళి మృతి పార్టీకి తీరని లోటు ఎమ్మెల్యే దామచర్ల

**కొత్తపట్నం జనవరి 18. ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బలగాని చంద్రమోళి మృతి పార్టీకి తీరని లోటుని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అన్నారు. ఆదివారం గమల్లపాలెంలోని ఆయన స్వగృహంలో చంద్ర మోళి మృతదేహాన్నికి నివాళులర్పించారు. ఒకానొ కప్పుడు కొత్తపట్నంను గజగజలాడించిన నాయ కుడని కొనియాడారు. కొత్తపట్నం గమల్లపాలెం కలిసి ఉన్నప్పుడు ఉప సర్పంచ్ గాను, విడిపో యిన తర్వాత కొత్తపట్నంకు సర్పంచ్‌గా చేశారు. మాజీ ఎమ్మెల్యే జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు మృతదేహాన్నికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీలో పలువురు ప్రము ఖులు సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు అశేషంగా అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన మహనీయుడు ఎన్టీఆర్

*- నివాళులర్పించిన వారిలో జిల్లా ఎన్‌చార్జి మంత్రి ఆనం, జిల్లా మంత్రి డాక్టర్ డోలా, ఎంపీ మాగుంట ఎమ్మెల్యేలు దామచర్ల, డాక్టర్ ఉగ్ర, బీఎన్, నగర మేయర్ గంగాడ, ఏఎంసీ చైర్మన్ రాజమళ్ళ, పలువురు నేతలు*

*- టీడీపీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ప్రారంభించిన దామచర్ల*

*- ఆధునీకరించిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి ఆనం*



**ఒంగోలు, ప్రభాతవార్త**

టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ,విశ్వ విఖ్యాత, నటసార్వభౌమ, నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని ఆదివారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో కథానాయకుడు, మహానాయకుడు ఎన్టీఆర్ కు జిల్లాలో ఉన్న అభిమానులు, టీడీపీ నేతలు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణను రాష్ట్ర దేవదాయ శాఖమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఎన్టీఆర్ రామారావు విగ్రహానికి రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, తెలుగుదేశం నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకున్న సహసోపేతమైన నిర్ణయాలు పాలనలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయని స్పష్టం చేశారు. అధికారం శాశ్వితం కాదు, దానిని సద్వినియోగం చేసుకుని ప్రజలకు మేలు జరగాలని ఎన్టీఆర్ ఆకాంక్షించారని, ఆయన స్థాపించిన టీడీపీలో ఎన్టీఆర్ మంత్రి వర్గంలో తాను మంత్రిగా పని చేశానని ఎంతో గర్వంగా ఉందన్నారు. చంద్రబాబునాయుడు, పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందన్నారు. చలనచిత్ర రంగంలో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రిగా తనదైన శైలిలో పాలన అందించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ దిగ్విజయంగా ముందుకు వెళ్తుందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలతో పాటు సిద్దాంతాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ బీసీలకు మొట్టమొదటి సారిగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెట్టిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాయలసీమకు తాగు, సాగునీరు అందించిన అపరభగీరథుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఏపీలో సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధితో పాటు పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనుల్లో పురోగతితో పరిశ్రమ ఏర్పాటుతో ఏపీ దేశంలోనే నెంబర్ వన్‌గా ఎదుగుతుందన్నారు. బీసీ, ఎస్సీ,ఎస్టీలకు రాజకీయం పరిచయం చేసింది ఎన్టీఆర్ రామారావు అని అన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన గొప్ప నేత ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ రామారావు మరణించి మూడు దశాబ్దాలు దాటిన ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు తెలుగువారి హృదయాల్లో శాశ్వితంగా నిలిచిపోయాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్ సారథ్యంలో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ, మహనేత ఆశయాలను ముందుకు తీసుకొస్తుందని ఆయన పేర్కొన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే రాజకీయ సిద్దాంతంతో రాజకీయం అంటే అధికారం కాదు, ప్రజా సేవ అని స్వర్గీయ ఎన్టీఆర్ ఆచరణలో నిరూపించారని అన్నారు. ఎన్టీఆర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రతి తెలుగువారి గుండెచప్పుడులో జీవించి ఉన్నారని అన్నారు. ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లోనే రాజ్యాధికారాన్ని చేపట్టి చరిత్ర సృష్టించడం ఒక్క ఎన్టీఆర్‌కే సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. దివంగత నేత ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతిరూపమన్నారు. విదేశీ పెట్టుబడుల కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, రాష్ట్రంలో ఉద్యోగ కల్పన కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ మరణించి మూడు దశాబ్దాలు దాటిన, ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు తెలుగువారి హృదయాల్లో శాశ్వితంగా నిలిచిపోయాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత లోకేష్ సారథ్యంలో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ మహనేత ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, ఏఎంసీ చైర్మన్ రాచమళ్ళ వెంకటరావు, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కొటారి నాగేశ్వరరావు, నగర అధ్యక్షుడు బండారు మదన్‌మోహన్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే పొనుగుపాటి కోటేశ్వరరావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.







## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

### - జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

**ఒంగోలు, ప్రభాతవార్త**



మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికి పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం.ఏపీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 19వ తేదీన సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలు పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చరిత్రలో గుర్తుండిపోయే నాయకుడు ఎన్టీఆర్

**కొండపి, ప్రభాతవార్త**



చరిత్రలో గుర్తుండిపోయే మహోన్నత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామా రావు అని రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు ఆదివారం కొం డపిలో జరిగిన ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడారు బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ యుగానికి ఒక యుగ పురుషులు జన్మిస్తారని, ఈ యుగానికి నందమూరి తారక రామారావు ప్రజల మనుషుల్లో స్థిర స్థాయిగా నిలిచిన యుగపురుషుడని ఆయన అన్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు పెట్టి ప్రజలను అభివృద్ధి బాటలు తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు అని టిడిపి మాజీ ఏఎంసి చైర్మన్ గొర్రపాటి రామయ్య చౌదరి అన్నారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు వసంత, బోదాటి సోమయ్య టిడిపి బీసీ సెల్ నాయకులు భక్తుల నారాయణస్వామి పాల్గొన్నారు.

### తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక

# ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ

*- కోటి మంది సభ్యుల బలమే టిడిపికి వెన్ను దన్ను*

*- రైతులు బాగుంటేనే సమాజం బాగుంటుంది*

*- టిడిపి జోలికి వచ్చిన వారి అంతం ఖాయం*







**కొరిసపాడు, జనవరి 18, ప్రభాతవార్త**

తెలుగువారి ఆత్మగౌరవాన్ని అప్పటి పాలకులుఢిల్లీ పీఠానికి తాకట్టు పెట్టారని తెలుగువారి ఆత్మగౌరవాన్ని మేలుకొల్పి ఢిల్లీ పీఠాన్ని ఎదిరించిన ధీశాలి స్వర్గీయ నందమూరి తారక రామారావు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. నిద్రాణమైన తెలుగువారి పౌరుషాన్ని మేల్కొలిపి తెలుగుదేశం పార్టీని స్థాపించిపార్టీ, స్థాపించిన తొమ్మిది నెలలలోనే టిడిపికి అధికారం కట్టబెట్టిన ధన్యజీవి ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఉదయం మండలంలోని బొడ్డు వానిపాలెం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ, కాపు సామాజిక భవన ప్రారంభోత్సవం తోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి వచ్చి న ఆయన స్థానిక రామాలయంలో పూజలు నిర్వహించి పూజారులతో ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం 30 లక్షల అంచనావ్యయంతో నిర్మించిన కాపు సామాజిక భవనాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ బస్టాప్ వద్ద గ్రామ తెలుగుదేశం పార్టీ ఏర్పాటుచేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. కోటి రూపాయల ప్రభుత్వ నిధులతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్లు, సిమెంట్ కాలువల ప్రారంభోత్సవాల శిలాఫలకాన్ని కూడా అనుచరులతో ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం ముదావహమన్నారు. కోటి మంది సభ్యత్వాల బలంతో నాలుగు దశాబ్దాలకు పైగా తెలుగుదేశం పార్టీ అనేక ఒడుదుడుకులను ఎదుర్కొన్న అప్రతిహతంగా ముందుకు సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల సమయంలోనే ఇచ్చిన హామీలకు కట్టుబడి వాటిని నెరవేరుస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు, పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం వంటి పథకాలను నిష్పక్షపాతంగా అర్హులందరికీ అందించామన్నారు. ఇంకా రాజధాని అమరావతి అభివృద్ధి, పోలవరం పనులను నిర్దిష్ట కాలంలో పూర్తి చేయటానికి తమ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పోలవరం డ్యాం పూర్తవగానే ప్రతి గ్రామానికి సాగునీరు త్రాగునీరు అందిస్తామన్నారు. తద్వారా వ్యవసాయ భూములకు సాగు నీరందిస్తే రైతులు లాభపడతారన్నారు. గ్రామస్తులు కాపు సామాజిక భవనానికి మరొక అంతస్తు నిధులు కావాలని, ముంపు గ్రామమైన అనుమనమూరు వాసులు తమ కాలనీకి సిమెంట్ రోడ్లు అడిగారని వాటి నిర్మాణాలపై నిధులను త్వరలోనే మంజూరు చేయించి పూర్తి చేయిస్తానంటూ హామీ ఇస్తూ ముగించారు. ఈ ప్రారంభోత్సవ లలో ఆయనతోపాటు గ్రామ సర్పంచ్ నేరెళ్ల సుబ్బయ్య, అద్దంకి ఏఎంసీ చైర్మన్ వరగాని పద్మావతి, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, కార్యదర్శి నూర్ అహ్మద్, వీఆర్వో మారుతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చింబోతుల సత్యనారాయణ, టిడిపి నాయకులు మన్నె రామారావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, చెన్నుపాటి హరిబాబు,సాదినేని మస్తాన్ రావు,చింతం సుబ్బారావు, గండే ఏ స్కేల్, గుమ్మడిల్లి కొండలు, గంగాధర సురేష్,నేరెళ్ల వెంకటేశ్వర్లు, నేరెళ్ల శ్రీనివాసరావు, పబ్బా హనుమంతరావు, దేవరపల్లి రాంబోట్లా రెడ్డి, గొట్టిపాటి మస్తాన్ దాస్, పులిరామయ్యలతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

**- క్లస్టర్ ఇన్‌చార్జి మలినిడి**

**- ఘనంగా అన్నగారికి నివాళులర్పించిన తెలుగు తమ్ముళ్లు**

**బల్లికురవ, జనవరి 18, ప్రభాతవార్త**





తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన బల్లికురవలోని నాలుగు రోడ్ల కూడలిలో పార్టీ నేతలు, కార్యకర్తలు ఎన్టీఆర్, గొట్టిపాటి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, అనంతరం మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా బల్లికురవ క్లస్టర్ ఇన్‌చార్జి మలినిడి గోవిందరావు మాట్లాడుతూ సినిమా, రాజకీయ రంగాలలో అన్న తారక రామారావు, యుగపురుషుడిగా తెలుగు ప్రజల గుండెలలో గుడి కట్టుకుపోయారన్నారు. నిమ్మకూరులోని ఓ సాధారణ మధ్య తరగతి రైతు కుటుంబంలో, 1923లో జన్మించిన అన్న 300కు పైగా చిత్రాలలో నటించి, తెలుగువారి ఆత్మ గౌరవ పోరాటం, నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి, 1938లో ముఖ్యమంత్రి పీఠం అధిరోహించారన్నారు. తెలుగువారి కీర్తిని ప్రపంచానికి చాటిన జనం మెచ్చిన నేత నందమూరి తారక రామారావు అన్నారు. సహకార సంఘం అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య మాట్లాడుతూ పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలను సృష్టించిన సృష్టికర్తగా, నటన, రాజకీయ రంగాలలో తనదైన ముద్ర వేసి, తరతరాలకు స్ఫూర్తినిచ్చే మహనీయుడిగా నందమూరి తారక రామారావు భారత దేశ చరిత్ర ఉన్నంత వరకు నిలిచిపోతారన్నారు. మండల పార్టీ అధ్యక్షులు దూళిపాళ్ల హనుమంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ కుటిల రాజకీయాలను కూకటి వేళ్లతో పెకిలించి వేసి, తెలుగువారి ఆత్మగౌరవ పోరాటాన్ని, స్ఫూర్తిని నింపి, తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావు భారత దేశ చరిత్రలోనే కొత్త చరిత్రను రాశారన్నారు. మండలంలోని వి.కొప్పెరపాడులో ఎన్టీఆర్ వీరాభిమాని తాపీ మేస్త్రీ కుంచపు ఏడుకొండలు గత 30 సంవత్సరాలుగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహిస్తూ తన అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర, నీటి సంఘం అధ్యక్షులు దర్శి రామస్వామి, తెలుగు యువత అధ్యక్షులు దూళిపాళ్ల పున్నారావు, మండలపు సుధాకర్, కాశీ విశ్వనాథం, సర్పంచ్‌లు అంజిబాబు, బుల్లిరామయ్య, దద్దాల అంజయ్య, మాలపాటి సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాఘమాసం వచ్చేసింది.. ముహూర్తాలు తెచ్చేస్తుంది

**బల్లికురవ, జనవరి 18, ప్రభాతవార్త**





మాఘమాసం వస్తూనే ముహూర్తాలను తీసుకొస్తుంది. విష్ణుమూర్తితో పాటు ఆరోగ్య ప్రదాతలైన సరస్వతీదేవిని, సూర్యభగవానుని ఆరాధించడం, నదీ స్నానాలు ఆచరించడం, శుభకార్యాలకు అనుకూలమైన నెలగా ప్రసిద్ధి పొందిన మాఘమాసం వచ్చేసింది. ఈ భూమండలంలోని సకల చరాచర జగత్తు ఆది పరాశక్తికి ప్రతిరూపం. అందులో మనిషి కూడా పరమాత్మ సృష్టించిన ప్రాణికే. తనను సృష్టించిన భగవంతునికి ధర్మబద్ధమైన నడతతో సాగిపోతూ, నిరంతర జీవన గమనంలో పూజాది కార్యక్రమాలతో భగవంతునికి కృతజ్ఞతలు తెలియజేస్తుంటాము. అలా తెలియజేసేటువంటి మాసాలలో మాఘం మరువలేనిది. విశ్వంలోని అన్ని ఆకృతులకు పునాది, అన్ని గుణాలకు భూమికగా ఉన్న దేవుడు నిరాకారుడు, నిర్గుణుడు, అపరిమితుడు, అనంతుడు, కాలాతీతుడు. సమస్త లోకాలలో విరాజిల్లే వెలుగులన్నింటికీ ఆధారమైన పరంజ్యోతి ఆతడు. అలాంటి ఆదిపరాశక్తికి, శ్రీ మహావిష్ణువుకు, ప్రత్యక్ష దైవం సూర్య భగవానునికి ఈ మాసంలో ప్రత్యేక అర్చనలు కొనసాగుతాయి. ఏ శుభ కార్యక్రమాన్ని ప్రారంభించడానికైనా మాఘమాసం అనుకూలమైందిగా పేర్కొంటారు. ఈ మాసంలో వచ్చే మాఘ పౌర్ణమి, పంచమి, సప్తమి, ఏకాదశి, తిథుల్ని పర్వదినాలుగా పరిగణించి ప్రత్యేక అర్చనలు కొనసాగుతాయి. ఏడు గుర్రాలను అధిరోహించి ప్రత్యక్ష నారాయణుడు ఉత్తర దిశగా ప్రయాణం సాగిస్తాడు. ఆ పర్వదినాన్ని రథసప్తమిగా పిలుస్తారు. మాఘ పౌర్ణమికి దేవతలు భూమిపైకి వచ్చి గంగా స్నానం చేస్తారని చరిత్ర చెబుతోంది. అంతే కాకుండా భీష్మ ఏకాదశి, మరో ప్రత్యేకమైన రోజుగా భావిస్తారు. ఈ సందర్భంగా దేవాలయాలలోని మూల విరాట్టును ప్రత్యేకంగా అలంకరించనున్నారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు కొనసాగనున్నాయి.

## తెలుగు దనానికి ప్రతిరూపం ఎన్టీఆర్

**- తెలుగుజాతి ముద్దుబిడ్డ ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించిన పలువురు నాయకులు**

**- పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు**

**- ఎన్టీఆర్ స్ఫూర్తితో అభివృద్ధికి పాటుపడాలని పలువురు నాయకులు కోరారు**



**పుల్లలచెరువు, జనవరి 18, ప్రభాతవార్త**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పాలిట పెన్నిధి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నట సార్వభౌమ దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ పోట్ల గోవింద ఆధ్వర్యంలో మండల కేంద్రమైన పుల్లలచెరువులోని ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆయనకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బోగోలు వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ యొక్క ఆవిర్భావం ఎన్టీఆర్ విశిష్టతను వారు ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదు అదొక ప్రభంజనమని ఆయన కొనియాడారు. ఆయన బ్రతికి ఉన్నప్పుడు ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం అనే సిద్ధాంతాలపై ప్రజలు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ పెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కోట్ల గోవిందు మాట్లాడుతూ ఎన్టీ రామారావు అనేది అదొక పేరు కాదు తెలుగువాడి విశ్వరూపం అంతే కాకుండా వెండి తెరపై రారాజుగా వెలుగొందారన్నారు. రాజకీయాల్లో మహా నాయకుడిగా రాణించారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచారని ఆయన అన్నారు. తెలుగుజాతి ఆత్మ గౌరవం సామాజిక న్యాయం ప్రజా సంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందని ఆయన కొనియాడారు. ప్రజలే దేవుళ్ళని సమాజమే దేవాలయం అని ఆయన నినదించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు శనగ నారాయణరెడ్డి, కాకర్ల కోటయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పయ్యాల ప్రసాద్, మండల టీడీపీ సీనియర్ నాయకులు గజ్వల్లి భాస్కర్, సొసైటీ అధ్యక్షులు పాతకోటి రామిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కాయకోకుల ఇదెమ్మ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి శనగ వెంకటేశ్వరరెడ్డి, పుల్లలచెరువు పట్టణ అధ్యక్షుడు మేడికొండ అనిల్, ఎంపీటీసీ మేడికొండ రాధాకృష్ణ, పుల్లలచెరువు ఎస్సీ సెల్ అధ్యక్షుడు కేసనపల్లి బక్కయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పెద్దదోర్నాలలో ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమం

**పెద్దదోర్నాల, జనవరి 18, ప్రభాతవార్త**



తెలుగువారి ఆత్మ బంధువు, సినీ నటుడు, నవరస నటసార్వభౌముడు, రాజకీయ దిగ్గజం, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం మండల కేంద్రమైన పెద్దదోర్నాలలో టీడీపీ మండల కన్వీనర్ షేక్ మాబు ఆధ్వర్యంలో టీడీపీ కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. శ్రీశైలం రోడ్డులో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ షేక్ మాబు మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానేత అని కొనియాడారు. సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని గుర్తు చేశారు. రెండు రూపాయల కిలో బియ్యం, సంపూర్ణ మద్యపాన నిషేధం, రెడ్డి, కరణముల వ్యవస్థ రద్దు, మాండలిక వ్యవస్థ ఏర్పాటు వంటి ఎన్నో సంస్కరణలు చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. అనంతరం పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏరువా మల్లిఖార్జునరెడ్డి, టీఎన్‌టీయుసీ ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్‌రెడ్డి, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి రావిక్రింది సుబ్బరత్నం, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడి లక్ష్మయ్య, జనసేన మండల కన్వీనర్ కేతి వెంకట మోహన్ మురళి, టీడీపీ పార్లమెంట్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికసాని దేవయ్య, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు దొడ్డ శేషాద్రి, పసుపు సైనికుడు ఈదర మల్లయ్య, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు చంటి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చెంచయ్య, నాయకులు షేక్ మౌలాలి, రఫీ, ల్యాబ్ ఖాన్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుజాతి కోసం పుట్టిన వ్యక్తి ఎన్టీఆర్

**- పోతినవారిపాలెం ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో**

**మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యేలు ఏలూరి, నరేంద్ర వర్మ**

**మార్టూరు, జనవరి 18, ప్రభాతవార్త**





తెలుగు జాతి కోసం పుట్టి, తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఎన్టీఆర్ చూపిన అభివృద్ధి, సంక్షేమ బాటలు నేటికి కొనసాగుతున్నాయని, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలను ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా కొనసాగించాల్సిన పరిస్థితి రావడం ఆయన పాలనా దృష్టికి నిదర్శనమని అన్నారు. ఆదివారం కారంచేడు మండలం పోతినవారిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మలు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎదురేగి ఘన స్వాగతం పలికారు. అనంతరం భక్త ఆంజనేయస్వామిని దర్శించుకున్న అనంతరం నూతన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ పోతినవారిపాలెం గ్రామంలో నూతన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఘనంగా స్వాగతించిన గ్రామస్తులకు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు. 40 ఏళ్లుగా చెక్కు చెదరకుండా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. దేశంలో కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక రాజకీయ పార్టీ టీడీపీయేనని స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికి ఒంగోలులో మహానాడు సభను ఐదు లక్షల మందితో నిర్వహించి ఘన విజయం సాధించిన ఘట్టాన్ని గుర్తు చేశారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం కార్యకర్తల అంకితభావానికి నిదర్శనమన్నారు. ఉమ్మివేస్తే కొట్టుకుపోయే పార్టీగా వైసీపీని విమర్శిస్తూ 11 స్థానాలకు పరిమితమైన ఆ పార్టీకి ఇంకా బుద్ధి రాలేదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కోసం పర్చూరు నియోజకవర్గానికి వచ్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా నిలిచిన పోతినవారిపాలెం గ్రామానికి రావడం ఆనందంగా ఉందన్నారు. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు కోసం గ్రామం మొత్తం సమిష్టిగా కృషి చేయడం అభినందనీయమని పేర్కొంటూ గ్రామ పెద్దలు, యువకులను పేరుపేరునా అభినందించారు. నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీ మన కుటుంబాల్లో భాగమైందని, ఎన్టీఆర్‌పై ప్రజల్లో ఉన్న చెక్కుచెదరని అభిమానమే ఆయన చేసిన సేవలకు నిదర్శనమన్నారు. పేదవాడికి గూడు, రెండు రూపాయలకే బియ్యం, మహిళలకు ఆస్తిలో సగభాగం హక్కు వంటి విప్లవాత్మక సంస్కరణలను ఎన్టీఆర్ అమలు చేశారని గుర్తు చేశారు. 2019-24 మధ్య జరిగిన అరాచక పాలనకు భిన్నంగా ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం స్వర్ణయుగం దిశగా అడుగులు వేస్తోందన్నారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఉత్సాహంగా జరుగుతున్న ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరు కావడం ఆనందంగా ఉందన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ సిద్ధాంతాలను గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. సంక్షేమం, అభివృద్ధి రెండింట్లో రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతోందన్నారు. ఎన్టీఆర్ కోహినూర్ వజ్రంలాంటి మహానాయకుడని పేర్కొంటూ, 2029 లోనూ తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మార్టూరు పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. మార్టూరు టౌన్, ఇంకొల్లు పట్టణాల్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయాల్లో పార్టీ కార్యకర్తల సమక్షంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మధ్యాహ్నం దగ్గుబాడు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భాలభార్గవ్‌రెడ్డికి డాక్టరేట్

**సంతనూతలపాడు, జనవరి 18, ప్రభాతవార్త**



ఒంగోలులోని సమతానగర్‌కు చెందిన డి.బాల భార్గవ్‌రెడ్డికి ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఈమేరకు విశ్వ విద్యాలయం రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరక్టర్ డాక్టర్ సుధాకర్ ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ కృష్ణ బాణనా పర్యవేక్షణలో ఆంధ్రప్రదేశ్‌లో డిగ్రీ విద్యార్థుల ఉద్యోగ అవకాశాలపై స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల పాత్ర- ఒక అధ్యయనం అనే అంశంపై సిద్ధాంత గ్రంధాన్ని విశ్వ విద్యాలయానికి సమర్పించిన బాల భార్గవ్ రెడ్డికి డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. డాక్టరేట్ పొందిన బాల భార్గవ్‌కు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొఫెసర్ శివరామ ప్రసాద్, ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ వాణి, ఉషా భవాని, మహీకౌషిక్, రంజిత్, ధార్విక్ తదితరులు అభినందనలు తెలిపారు.

## నేటి నుండి మండలంలో పశు వైద్య శిబిరాలు

**సంతనూతలపాడు, జనవరి 18, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలంలో ఈనెల 19 నుండి 31వ తేదీ వరకు పశువులు, గొర్రెలు, దూడలు, మేకలకు వివిధ వ్యాధులు నివారణకు పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాలు జరగనున్నట్లు మండల పశువైద్యాధికారిణి కే.అనురాధ తెలిపారు. ఈనెల 19వ తేదీన మైనంపాడులో 20న మద్దులూరు, లక్ష్మీపురం గ్రామాల్లో 21న మాచవరం, రుద్రవరం గ్రామాలలో, 22న చిలకపాడు, గురువారెడ్డిపాలెంలలో, 23న వేములపాడు, కొనగానివారిపాలెం గ్రామాల్లో, 24న మట్టిపాడు, గొర్లమిట్ట, పి.గుడిపాడులలో, 26న ఎనికపాడులో, 27న గుమ్మలంపాడు, ఎండ్లూరు గ్రామాల్లో, 28న తక్కెళ్ళపాడు, మంగమూరు గ్రామాలలో, 29న బొడ్డువారిపాలెం, పేర్నమిట్ట గ్రామాల్లో, 30న గంగవరం, చంద్రపాలెం, చలప్పాలెం గ్రామాల్లో, 31న సంతనూతలపాడు, కామేపల్లి వారిపాలెం గ్రామాల్లోఈ మెగా పశువైద్యశిబిరాలు జరగనున్నట్లు పశువైద్యాధికారిణి అనురాధ పేర్కొన్నారు. ఈ పశు వైద్య శిబిరాల్లో పశువులు, గొర్రెలు, దూడలు, మేకలు నట్టల నివారణ మందులు, ఎదకురాని చూడు నిలవని పశువులకు అవసరమైన పరీక్షలు, గేదెలు, చూడి పరీక్షలు, ఆవులకు, చూడి పరీక్షలు, గొర్రెలు, మేకలకు, ఉచితంగా బొబ్బవ్యాధి నిరోధక టీకాలు, పశు వైద్య నిర్ధారణ పరీక్షలు, పశువులకు సంబంధించి శాస్త్రీయ యాజమాన్యంపై అవగామన గేదెలు, ఆవులకు, సంబంధించి 85 శాతం రాయితీపై బీమా, అదే విధంగా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన ఆయా పోషకలకు కల్పించనున్నట్లు డాక్టర్ అనురాధ తెలిపారు. ఆయా గ్రామాల్లో దిగువ పేర్కొన్న ప్రకారం నిర్దేశించిన తేదీల్లో జరిగే పశు వైద్య శిబిరాలను ఆయా పోషకులు సద్వినియోగపరుచుకోవాలని మండల పశువైద్యాధికారిణి అనురాధ కోరారు.

## ఊరు వాడలా ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**త్రిపురాంతకం, జనవరి 18,ప్రభాతావార్త**



మండల కేంద్రంలోచుట్టు పరిసర గ్రామ ప్రాంతాలలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా త్రిపురాంతకం మండల కేంద్రంలో ఉన్న మాజీ ఎంపీపీ నాసర్ రెడ్డి విగ్రహం వద్ద మాజీ మండల అద్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తెలుగు వారిఖ్యాతి ప్రపంచ నలుమూలల చాటిన మహోన్నతవ్యక్తి తారక రామారావు అనిఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపట్టణాధ్యక్షుడు మణికంఠ, నీటిసంఘం అధ్యక్షుడు అంజిరెడ్డి,కార్యదర్శి శాంతికుమార్,యువనాయకులు శ్రీధర్,కందుల శ్రీనివాసరెడ్డి,కొల్లి భాస్కరరెడ్డి,జాన్,సాంబయ్య,సుదీర్,బాలనాసర్,రషీద్,బుజ్జి పలువురు తెలుగు తమ్ముళ్ళు పాల్గొన్నారు.

## తిరునాళ్ల మహోత్సవానికి జనసేన నాయకుల ఆహ్వానం

**మార్కాపురం, జనవరి 18, ప్రభాతవార్త**



మార్కాపురం జిల్లా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ కార్యాలయంలో రాయవరం గ్రామానికి చెందిన లక్ష్మి అలివేలుమంగ సమేత వేంకటేశ్వర స్వామి వారి తిరునాళ్ల మహోత్సవానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్‌ను రాయవరం జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జనసేన నాయకులు విజయరావు, నరసింహారావు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, తర్లుపాడు మండల జనసేన నాయకులు వెలుగు కాశీరావు పాల్గొన్నారు. అలాగే జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు ఆవుల వెంకట్, ఈర్ల వెంకట నారాయణ, దుర్గారావు, సోను, రవి, ప్రసాద్, మహేష్ తదితర జనసేన నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గుంటి గంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**తాళ్లూరు, జనవరి 18, ప్రభాతవార్త**



మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామంలో వెలిసిన జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పుచ్చకాయల విజయ లక్ష్మి అమ్మవారి మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు.ఆలయ అర్చకుడు ఎన్. కామేశ్వర శర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, గోత్రనామాలు పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు,పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాతో పాటు పలు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.భక్తులు పొంగళ్లు పెట్టి,జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు.ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. అమ్మవారి దర్శించుకున్న భక్తులకు ఆలయ అన్నదాన సత్రంలో అన్నదానం చేశారు.భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో నర్రా నారాయణరెడ్డి,ఆర్ఏలు కాటూరి ప్రసాదు, కోట శ్రీనివాసరావు, సిబ్బంది పర్యవేక్షించారు.

## పేదల అభ్యున్నతికి ఎన్టీఆర్ కృషి

**తాళ్లూరు, జనవరి 18,ప్రభాతవార్త**





జనవరి 18 రాజకీయాల్లో అంకితభావంతో పనిచేస్తూ పేదల అభ్యున్నతికి, బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి ఎన్టీఆర్ ఎనలేని సేవలందించారని వక్తలు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం ఎన్టీఆర్30వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన వ్యక్తిఎన్టీఆర్. ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం, పేదవారి గుండెల్లో చెరగని జ్ఞాపకం, బడుగువర్గాల ధైర్యం అన్నారు.రాజకీయాలకు కొత్త నిర్వచనం తెచ్చింది ఎన్టీఆరే.కేవలం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకురావడం ప్రపంచంలో ఒక్క ఎన్టీఆర్ కే సాధ్యమైంది. సంక్షేమానికి కొత్త అర్థం చెప్పారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించారు. దేశ చరిత్రల్లో రాజకీయాలకు కొత్తరూపు ఇచ్చారు. పేదలకు రూ. 2కే కేజీ బియ్యం పథకం ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. పేదరికం పూర్తిగా నిర్మూలించాలనేది ఎన్టీఆర్ కల. పేదరికం లేని సమాజం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం.అదే బాటలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్యా శాఖ మంత్రి,యువ నాయకుడు నారా లోకేష్ ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అలాగే తూర్పు గంగవరం లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు,మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర నాటక అకాడమీ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిరెడ్డి బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి,వైస్ ఎంపీపీ ఐ వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు,నాయకులు మానం రమేష్‌బాబు,ఐ.శ్రీనివాసురెడ్డి, గొంది రమణారెడ్డి (సమర),వల్లభనేని సుబ్బయ్య,కైపు రామ కోటిరెడ్డి,రాచకొండ వెంకట్రావు,కైపు నాగార్జున రెడ్డి, పిన్నిక రమేష్,పుట్టా నరసింహారావు,గంగిరెడ్డి కృష్ణారెడ్డి,యాతం చవిటిరెడ్డి,పాశంసూరిబాబు,సానె సురేష్,యాతం శ్రీనివాస్‌రెడ్డి, బొద్దు హనుమారెడ్డి, కళ్యాణ్, రావి నూతల పరిశుద్ధరావు,చాట్లదాని, సాగర్, సీహెచ్ వీర నాగిరెడ్డి,పెరిరెడ్డి,షేక్ బేరి, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**పొన్నలూరు, జనవరి 18 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన పొన్నలూరులోని ఎన్టీఆర్ విగ్రహ కూడలి వద్ద ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ నాయకులు ముందుగా ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు, మండవ పుల్లయ్య విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు జాతికి, తెలుగు భాషకి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. స్త్రీలకు ఆస్తిలో వాటా ఉండాలని, బలహీనవర్గాలకు ఇల్లు కట్టించిన గొప్పదనం అతనిదే అని రెండు రూపాయల కిలోబియ్యంమొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టిన ఘనత అయనదేనన్నారు. మొట్టమొదటిసారిగా అన్ని కులాల వారికి ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీలో ఉన్నత పదవులు కల్పించారన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు,మాజీ మండల టిడిపి అధ్యక్షుడు మండవ ప్రసాద్,మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు,గుమ్మళ్ళ వెంకటరావు,పిల్లి వెంకటనారాయణరెడ్డి,మాజీ సర్పంచ్ పల్లపోతుప్రసాద్, సన్నబోయిన నరసింహం, తదితర మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్ఫూర్తితో రాష్ట్రంలో చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమం ముందంజ

**- సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్**

**- ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో భాగంగా మెగా రక్తదాన శిబిరం**

**సంతనూతలపాడు, జనవరి 18, ప్రభాతవార్త**





మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో అభివృద్ధి, సంక్షేమం ముందంజలో ఉన్నట్లు సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. సంతనూతలపాడు కేంద్రంలో ఆదివారం నాడు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన మెగా రక్తదాన శిబిరం, ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి అనంతరం ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు మండలటీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు అధ్యక్షత వహించారు.ఈసందర్భంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపాలనలో అభివృద్ధి, సంక్షేమం ముందజలో ఉన్నట్లు సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ పేర్కొన్నారు. సంతనూతలపాడు కేంద్రంలో ఆదివారం నాడు మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో జరిగిన మెగా రక్తదాన శిబిరం, ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 25 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఎన్టీఆర్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తదుపరి విప్లవాత్మక మార్పులు రాష్ట్రంలో తీసుకువచ్చారని ఎమ్మెల్యే విజయ్ కుమార్ వెల్లడించారు. ఎన్టీఆర్ జాతీయ స్థాయి నాయకుడని ఎమ్మెల్యే విజయ్ కుమార్ అభినందించారు. కరణాల వ్యవస్థను రద్దు చేసి తదుపరి సమితులను రద్దు చేసి మండల వ్యవస్థలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టి ప్రజలకు చేరువుగా పాలనను తీసుకువచ్చిన మహనీయులని ఎమ్మెల్యే విజయ్ కుమార్ ప్రశంసించారు. సంతనూతలపాడులో జరిగిన ఈ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు ఆధ్వర్యంలో మండల టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు, మండల టీఎన్‌టీయుసీ అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి చౌదరి, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్‌బాబు, చెరువు సంఘం అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, యూనిట్ ఇన్‌చార్జి మార్పుడి జనార్ధన్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్.మాధవిలత,మాజీ సొసైటీ అధ్యక్షులు సాదినేని శ్రీరామమూర్తి, గుమ్మలంపాడు టీడీపీ అధ్యక్షులు బొడ్డపాటి చంద్రశేఖర్,టీడీపీ నాయకులు ఆళ్ల అవినాష్, ఎస్.ఉమామహేశ్వరరావు, మట్టా పోలిశెట్టి, కట్టాసుబ్బారావు, నల్లూరి గోపి,తదితరులు పర్యవేక్షించారు. అనంతరం అన్నదాన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఎన్టీఆర్ డాక్టర్ సింగయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ మహిళా నాయకురాలు ఆరికట్ల సుమతి, బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, మాజీ సర్పంచ్ చెరువు సంఘం అధ్యక్షురాలు మన్నం రంగ నాయకమ్మ, ఎన్ఎస్‌పీ డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు నల్లూరి కృష్ణారావు, మార్కెట్ కమిటీ డైరక్టర్లు కేవి శ్రీలత, పి.పర్వీన్, నీటి సంఘం అధ్యక్షులు అబ్బూరి శ్రీను, సొసైటీల అధ్యక్షులు నల్లూరి నారాయణరావు, బి.రంగనాయకులు, కూకట్ల విజయమ్మ, శరత్‌బాబు, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపికృష్ణ, సొసైటీ డైరక్టర్లు ఎం.రామకృష్ణారెడ్డి, టి.నరసింహారావు, పెరుగు రాము, మాజీ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పోతినేని శ్రీనివాసరావు, అలియాస్ పీఎస్‌ఆర్ పల్లపోతు సాయి చరణ్, చిట్టెంశెట్టి శ్రీనివాసరావు, కొప్పోలు శ్రీనివాసరావు, బొడ్డు శంకర్‌బాబు, సీహెచ్ వెంకట సుబ్బయ్య, వి.అంకంశెట్టి బీవీ రమణారావు, పి.రాము, నలుమోతు శ్రీనివాసరావు, నేతి రాజేష్,టి.చిన్న మాధవరావు,ఏ.అశోక్,ఎస్.కొండలరావు, ఎన్.వెంకటరావు,ఎన్.ఝాన్సీ,కే. సింగ్‌రాజు, కొంకా శ్రీనివాసరావు,పి.కుబేంద్రరావు, వెంకటరావు, ఎం.ప్రసాద్, నువ్వుల మీరయ్య, డి.అనిల్, జే.లక్ష్మీనారాయణ,నల్లగట్లసుబ్బారావు, మారెళ్ళశ్రీనివాసరావు, శీలం రామారావు, కుంచాల సుబ్బారావు, నాదెండ్ల ఆంజనేయులు, పి.మోహన్, పరశురాం రెడ్డి, నెప్పలి కనకయ్య, పి.నాగూర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎస్వీ సుబ్బారావు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, కే.శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

8_8.qxd 1/18/2026 11:49 PM Page 1



### పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్‌ను సన్మానించిన నాదెళ్ల తిరుపతిరావు



**కనిగిరి, జనవరి 18, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం సేవచేస్తున్న కనిగిరి పట్టణ టీడీపీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌ను ప్రముఖ పారిశ్రామిక వేత్త,పార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల తిరుపతిరావు ఆదివారం గార్లపేట రోడ్డులోని స్థానిక టీడీపీ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ పట్టణంలో పార్టీ విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనలో ఫిరోజ్ పాత్ర విశేషమైనదని అభినందించారు. పార్టీ బలోపేతానికి యువత ముందుకు రావాల్సిన అవసరం ఉందని, ఫిరోజ్ వంటి సేవాభావం గల నాయకులు పార్టీకి ఆస్తిగా నిలుస్తారని అన్నారు. నేటి కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు మూలే బాలిరెడ్డి, పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి,ఉడేలా శ్రీనివాస్‌రెడ్డి, పుట్లూరి కృష్ణారెడ్డితో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసేవే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి

**- రోగులకు పండ్ల పంపిణీ చేసిన పారిశ్రామికవేత్త నాదెళ్ల తిరుపతిరావు**



**కనిగిరి, జనవరి 18, ప్రభాతవార్త**

తెలుగువారి ఆరాధ్యదైవం, మహానటుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ప్రఖ్యాత పారిశ్రామిక వేత్త, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల తిరుపతిరావు కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాదెళ్ల తిరుపతిరావు మాట్లాడుతూ ప్రజాసేవే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి. తెలుగు ప్రజల గౌరవం, గుర్తింపును ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన ఎన్టీఆర్ సేవలు ఎన్నటికీ మరువలేనివి అంటూ తెలిపారు. పేద ప్రజల కోసం సేవ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, అందులో భాగంగా ఆసుపత్రి రోగులకు ఆహార పదార్థాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ పిచ్చాల శ్రీనివాసరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, మూలే బాలిరెడ్డి, ఉడేలా శ్రీనివాస్‌రెడ్డి, పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, పుట్లూరి కృష్ణారెడ్డితో పాటు పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వక భేటీ

**- సీఐ శ్రీనివాసులును కలిసిన నాదెళ్ల తిరుపతిరావు**



**కనిగిరి, జనవరి 18, ప్రభాతవార్త**

కనిగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉప్పుటూరి శ్రీనివాసులును ప్రముఖ పారిశ్రామిక వేత్త, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల తిరుపతిరావు ఆదివారం సీఐ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సమాజంలో శాంతి భద్రత, సామాజిక భద్రత, సామాజిక సమస్యలు, ప్రజల సమస్యలు, ప్రజా సేవలో పోలీసులు చూపుతున్న తపన ప్రశంసనీయం అని తిరుపతిరావు అభినందించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసులు పోలీసు శాఖ ప్రజల రక్షణ, శాంతి నిర్వహణలో కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, ఉడేలా శ్రీనివాస్‌రెడ్డి, పిల్లి కిరణ్ కుమార్‌రెడ్డి, పుట్లూరి కృష్ణారెడ్డి, మూలే బాలిరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి

**- అమరావతి మైదానంలో ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే ఉగ్ర**





**కనిగిరి, జనవరి 18, ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి, నట సార్వభౌమ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు ,శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదివారం కనిగిరి అమరావతి మైదానంలో ఎన్టీఆర్ విగ్రహానికిపూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాల సాధనలో ప్రతి కార్యకర్త భగవత్కార్య భావంతో పని చేయాలని, పేదలకు, సేవ చేయడం తెలుగు ప్రజల గౌరవాన్ని నిలబెట్టడం తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతం ప్రజా సంక్షేమం కోసం అందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నివాళి కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తమ్మినేని వెంకటరెడ్డి, గుడిపాటి ఖాదర్,రాచమల్ల శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ ఖాజా రెహమాన్,బుల్ల బాలబాబు, పెన్నా వెంకటేశ్వర్లు, మస్తాన్‌బాబు, షేక్ గయాజ్, వెన్న శ్రీనివాసరెడ్డి, షేక్ బాబా తాజుద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ అద్దంకి రంగబాబు, బి.రామసుబ్బారెడ్డి, నజుముద్దీన్, పాతూరు నాగ, ఏనుగు శ్రీనివాసరెడ్డి, అంజి నాయుడు, మోహన మురళి, జాన్సన్ తోపాటు మున్సిపాలిటీ వార్డు అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, కేఎస్‌ఎస్ కుటుంబ సభ్యులు, మహిళా దళం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### సామాన్య కార్యకర్తను ఎమ్మెల్యే అభ్యర్థిగా చేసిన నాయకుడే నా దేవుడు జగన్

**- జగనన్న పట్ల కృతజ్ఞతలు తెలిపిన దద్దాల**



**కనిగిరి, జనవరి 18, ప్రభాతవార్త**

సామాన్య కార్యకర్తగా, పార్టీకి సేవ చేసిన తనను జడ్పీటీసీగా, ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టినందుకు వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన రెండేళ్లు పూర్తి సందర్భంగా ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో దద్దాల మాట్లాడుతూ జగనన్న పట్టుదల, ధైర్యం, సేవాభావం తనకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. రైతుల సమస్యలపై అన్నదాతకు అండగా పోరు, విద్యుత్ ఛార్జీలు, విద్యార్థుల ఫీజులు, పొగాకు రైతుల మద్దతు ధర, కూటమి ప్రభుత్వ హామీల మోసంపై వెన్నుపోటు దినం, ప్రైవేటీకరణ వ్యతిరేక ఆందోళనలు, నకిలీ మద్యం నిరసన ర్యాలీలు వంటి వివిధ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొన్నట్లు తెలిపారు. అదే విధంగా పార్టీ కార్యక్రమాల సందర్భాలలో అన్నదానాలు, చీరల పంపిణీ, రక్తదానం, దివ్యాంగులకు ట్రై సైకిళ్లు, ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ, చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు వివరించారు. పార్టీపై ప్రజల నమ్మకం పునరుద్ధరించేందుకు, గ్రామ స్థాయి శక్తిని చేర్చేందుకు తన వంతు కృషి కొనసాగుతుందని చెప్పారు. కనిగిరిలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యం, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేయడమే సంకల్పం అన్నారు. తనతో కలిసి నడుస్తున్న నాయకులు, వర్కర్లు, సోషల్ మీడియా బృందం, అభిమానులు, ప్రజలకు దద్దాల ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ గెలుపు కోసం అందరూ సమిష్టిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

### ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న దద్దాల



**కనిగిరి, జనవరి 18, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రకాశం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాజీ మంత్రి, జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పార్టీ నాయకులకు పలు సూచనలు, సలహాలు దిశానిర్దేశం చేశారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో కనిగిరి నియోజకవర్గం నుండి జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయ భాస్కర్‌రెడ్డి, చిట్యాల విజయభాస్కర్‌రెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, మితికాల గురవయ్య, కొండ్రు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కమ్మేస్తున్న పొగమంచు.. పొంచి ఉన్న ప్రమాదాలు

**- వాహనదారులు జర జాగ్రత్త**



**పెద్దదోర్నాల, జనవరి 18, ప్రభాతవార్త**

తెల్లవారుజామున, ఉదయమున కమ్మేస్తున్న పొగమంచు వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది. దీంతో రహదారులలో దృశ్య మానత తగ్గిపోవడంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రయాణికులు. వాహనదారులు జర జాగ్రత్తని దోర్నాల ఎస్సై ఎస్.వెంకట మణయ్య సూచిస్తున్నారు. ప్రధానంగా నల్లమల అటవీ ప్రాంతంలోని కర్నూలు, గుంటూరు జాతీయ రహదారి, అటు శ్రీశైలం రహదారిలలో పొగ మంచు కారణంగా ముందున్న వాహనాలు కనిపించకపోవడం, అకస్మాత్తుగా బ్రేకులు వేయాల్సిన పరిస్థితులు తలెత్తేడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, లారీలు, బస్సుల డ్రైవర్లు, మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**పోలీసుల ముఖ్య సూచనలు :**

పొగ మంచు ఎక్కువగా ఉన్న సమయంలో అవసరం లేకపోతే ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి. వేగాన్ని తగించి మీ గమ్యం చేరుకోవడానికి ఇంకొంచెం సమయం ఇవ్వండి, మీ హైజిమ్ లైట్లు ఉపయోగించవద్దు,లో జిమ్ హెడ్ లైట్లను మాత్రమే ఉపయోగించండి, వైపర్లను ఉపయోగించి అద్దాలను విజ్‌బుల్‌గా ఉంచండి, వాహనానికి వాహనానికి మధ్య కనీస దూరాన్ని పాటించండి, దట్టమైన పొగ మంచు కారణంగా వాహనం నడపడం కష్టమైతే వాహనాన్ని వీలైనంత సైడుకు పార్కు చేసి హజార్డ్‌లైట్లు ఆన్ చేయండి, వామనాలను నెమ్మదిగా, నియంత్రణలో నడపాలి, హెడ్ లైట్లు , ఫాగ్ లైట్లు తప్పనిసరిగా వినియోగించాలి,ముందున్న వాహనానికి తగినంత దూరము పాటించాలి, హారన్‌ను అవసరమైన చోటనే వినియోగించాలి, మద్యం సేవించి వాహనం నడపరాదు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, ప్రత్యేకించి పాఠశాల బస్సులు, ప్రయాణికుల బస్సుల డ్రైవర్లు మరింత జాగ్రత్తగా వ్యవహారించాలన్నారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయం కావచ్చు అని హెచ్చరిస్తూ, ప్రతి ఒక్కరూ భద్రతే ప్రధానంగా ప్రయాణాలు చేయాలని సూచించారు. పొగ మంచు ప్రభావం ఉన్న ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసుల సూచనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చుని, జాగ్రత్తగా ఉండండి ఇతరుల ప్రాణాలను కాపాడండని ఎస్సై వెంకట రమణ తెలిపారు.

# కొప్పెరపాలెంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**సంతమాగులూరు , జనవరి 18,ప్రభాతవార్త**

చరిత్ర సృష్టించిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నట సర్వభౌమ నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలు మండలంలోని కొప్పెరపాలెం గ్రామంలో ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్ళు ,అనే నినాదంతో తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని దశ దిశలకు చాటిన, ఎన్టీఆర్ వర్ధంతిని కొప్పెరపాలెంలో గత 30 సంవత్సరాలుగా ఘనంగా నిర్వహిస్తుంటారు. సంక్రాంతికి తరలివచ్చిన యువకులు పెద్ద ఎత్తున అన్న గారికి నివాళి అర్పించి, అన్న సంతర్పణ చేపడుతుంటారు. సాయంత్రం వేళసాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహణ కొనసాగింది. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల వీరాంజనేయులు, హనుమంతరావు,కందుల సాంబయ్య,రాంబాబు, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు



**సంతమాగులూరు , జనవరి 18, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చేవూరి వాసురెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ పెనుబర్ల ఎల్లమంద, టిడిపి మండల అధ్యక్షుడు చేవూరి వాసు రెడ్డి సంతమాగులూరు వ్యవసాయ కమిటీ చైర్మన్ తేలప్రోలు రమేష్, మాజీ ఎంపీపీ సన్నిబోయిన ఏడుకొండలు, మాజీ జెడ్పిటిసి చింతా రామారావు, అట్లా పెద్ద వెంకటరెడ్డి, దుద్దెల గాలయ్య, చల్లా కోటేశ్వరరావు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సన్నెబోయిన గురు యాదవ్, నాయకులు గడ్డం నాగిరెడ్డి, అనంతవరపు దేవదానం ( దేవా ), తదితరులు ఆయా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# దర్శిలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుక

**- ఎన్టీఆర్, శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి**

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన గొట్టిపాటి లక్ష్మీ**





**దర్శి, జనవరి 18, ప్రభాతవార్త**

దర్శి టౌన్‌లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం దర్శి పట్టణం గడియార స్తంభం వద్ద గల కి.శే స్వర్గీయ నందమూరి తారక రామారావు, కి.శే నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్, వారితో పాటు మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణిసుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు. తదుపరి దర్శి పట్టణంలోని పీజీఎన్ కాంప్లెక్స్ నందు దర్శి మండల, టౌన్ టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ఆ రోజుల్లో తెలుగు జాతి ప్రజల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి రెండు రూపాయలకే కిలో బియ్యం, పథకాన్ని ప్రవేశపెట్టి పక్కా గృహాలను నిర్మించిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టీడీపీ అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ(చిన్న), మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టీవెన్, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు ఒంగోలు పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు,శోభారాణి, సుభాని, వల్లెపు నారాయణ, సానె సుబ్బయ్య, కర్ణ శ్రీను, సంగా తిరుపతిరావు, మండల ఐటీడీపీ అధ్యక్షులు పత్తిపాటి అంజి, మార్కెట్ యార్డు డైరక్టర్, నీటి సంఘం అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి



**ముండ్లమూరు, జనవరి 18, ప్రభాతవార్త**

పేదల పాలిట పెన్నిది, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల కేంద్రమైన ముండ్లమూరులో బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు సోమేపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకటరావు, టీడీపీ నాయకుడు బేతపూడి రామారావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముండ్లమూరులో ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ అభిమాని మల్లవరపు యేసయ్య గుండెపోటుతో మృతి చెందగా వారి కుమారుడు తేజకు తెలుగు తమ్ముళ్లు 21 వేల రూపాయలు అందజేశారు. అనంతరం శంకరాపురం గ్రామంలో ఎన్టీఆర్ చిత్రపటానికి మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు, సర్పంచ్ కూరపాటి మహేశ్వరి, నారాయణ స్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పసుపుగల్లు, ఉల్లగల్లు, వేములబండ, బొప్పూడివారిపాలెం, కంభంపాడు, మారెళ్ళ, సుంకరవారిపాలెం గ్రామాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరగాని పౌలు, ఇందూరి పిచ్చిరెడ్డి, సుంకర రాఘవరెడ్డి, కంచుమాటి శ్రీనివాసరావు, దిరిశాల శ్రీనివాసరావు, పాల శ్రీను, చిమిలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించిన ఆకుపాటి వెంకటేష్



**పామూరు, జనవరి 18, ప్రభాతవార్త**

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్.

# ప్రసన్నాంజనేయస్వామికి అరటికాయల పూజా



**అద్దంకి, జనవరి 18,ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవస్థానంలో అదివారం మోని అమావాస్య సందర్భంగా స్వామివారికి అరటికాయలు పూజా కార్యక్రమం జరిగినది. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు వచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ మోని అమావాస్య 130 సంవత్సరాలకు ఒకసారి వచ్చే అమావాస్య, ఈ అమావాస్యకు విశిష్టత కలదు. ఈ అరటికాయల పూజా దాత జె.పంగులూరు మండలం జనకవరం గ్రామస్తులు పుల్లెల రాజశేఖర్ ధర్మపత్ని సత్యవతి, తల్లపనేని సతీష్ బాబు ధర్మపత్ని నాగమల్లేశ్వరి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరికి పూజా కార్యక్రమం అనంతరం స్వామి వారి పట్టు వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి అధ్యక్షులు చుండూరు మురళీ సుధాకర్ రావు పాల్గొన్నారు.

# ఎంఇఎఫ్, ఎఆర్‌పిఎస్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**అద్దంకి, జనవరి 18, ప్రభాతవార్త**

అద్దంకిలో ఎంఇఎఫ్, ఎఆర్‌పిఎస్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు అమృతపూడి శేఖర్‌బాబు, బొంత ఏసుదాసు, ప్రకాశం జిల్లా మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు తోరటి ఆనంద్, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లూరి శేషయ్య, వంగవరపు రమేష్, బాపట్ల అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు దుడ్డు వందనం, సంతమాగులూరు ఎంఈఓ వేమవరపు కోటేశ్వరరావు, హై స్కూల్ హెడ్మాస్టర్ డేవిడ్, కోటేశ్వరరావు, నరేంద్ర అద్దంకి నియోజకవర్గం ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు పూనూరి రమేష్, పాలపోగు సుబ్బారావు గారు, నాయకులు గంగవరపు సిద్దు, మున్నంగి కోటేశ్వరరావు, సంద్రపాటి చెన్నయ్య, దాసరి మోషే, కే బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు

### అద్దంకి టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు



**అద్దంకి, జనవరి 18, ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలు అద్దంకి పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అద్దంకి పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో యర్రకుల రామాంజనేయులు, ఎస్.కె మొహిద్దీన్, బచ్చుల వాసు, కొటికలపూడిమోలాలి,షేక్‌మాబు,చెన్నుపల్లి కోటిలింగాచారి గుండె మెడ వెంకటసుబ్బారావు హనుమంత రావు అజయ్ కుమార్ యశోదర్, మస్తాన్రావు, తదితరులు పాల్గొన్నారు.

# చెమట రాంబాబు దశదినకర్మకు హాజరైన

**అద్దంకి ఇంచార్జి అశోక్ కుమార్**



**సంతమాగులూరు , జనవరి 18,ప్రభాతవార్త**

మండలంలోని మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన మండల వైఎస్ఆర్సీపీ చేనేత విభాగం అధ్యక్షుడు చిమటా రాంబాబు దశదినకర్మకు వైయస్సార్సీపి అద్దంకి ఇంచార్జ్ చింతలపూడి అశోక్ కుమార్ హాజరైనారు. రాంబాబు చిత్ర పటానికి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఓదార్పునిచ్చారు. వైయస్సార్సీపి పార్టీ రాంబాబు కుటుంబానికి అండగా ఉంటుందని అశోక్ కుమార్ తెలిపారు. ఆయన వెంట మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ వూట్ల నాగేశ్వరరావు, స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన వివరాలు



**సంతమాగులూరు , జనవరి 18,ప్రభాతవార్త**

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం మండలంలోని పత్తేపురం గ్రామంలో ఉదయం 10:45 స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం, అలాగే కొప్పరం గ్రామంలో ఉదయం 11:30 గంటలకు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం నకు హాజరవుతారని మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమమునకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అద్దంకిలో పురందరదాసు ఆరాధన మహోత్సవం



**అద్దంకి, జనవరి 18, ప్రభాతవార్త**

తిరుమల తిరుపతి దేవస్థానములు దాస సాహిత్య ప్రాజెక్ట్, శ్రీ దాస భారతీయ జానపద కళాక్షేత్రం ఆధ్వర్యంలో కన్నడ కవితా పితామహుడు శ్రీ పురందరదాసు వారి ఆరాధన మహోత్సవం నిర్వహించారు. అద్దంకి పట్టణంలో మెయిన్ రోడ్ లోని పోలీస్ స్టేషన్ ముందు ఉన్నటు వంటి శ్రీపురందరదాసుల వారి విగ్రహం వద్ద దాస సాహిత్య ప్రాజెక్ట్ ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ శ్రీ దాస భారతీయ జనతా కళాక్షేత్రం అధ్యక్షులు చెన్నుపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 462వ ఆరాధన మహోత్సవాలు ఎంత ఘనంగా జరిగాయి. ముందుగా అద్దంకి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బరాజు, విద్వాన్ జ్యోతి చంద్రమోళి రిటైర్డ్ ఆర్జెడి ఉపాధ్యాయ దేవ పాలన విగ్రహానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమాల్ని చేశారు. శ్రీ దాస భారతీయ జానపద కళాక్షేత్రం అధ్యక్షులు చెన్నుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ తిరుమలలో ఆ కలియుగ వైకుంఠ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత తిరుమల తిరుపతి దేవస్థానం ప్రాజెక్ట్ విశేషాలు, పూజ గురుదేవులు శ్రీశ్రీశ్రీ పగడాల అనంత తీర్చార్యులు వారి ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుంచి కూడా పురందర దాసుల వారి ఆరాధన మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బరాజు మాట్లాడుతూ ఎంతో చారిత్రక కలిగినటువంటి అద్దంకి పట్టణంలో గొప్ప వాగ్గే కారులైనటువంటి పురందరదాసు వారి విగ్రహం విగ్రహం స్థాపించడం ఎంతో గొప్ప విశేషం. కవి మరణిస్తే ఆకాశంలో నక్షత్రం వలె ఎప్పుడు మెరుస్తూనే ఉంటాడు, కవి మరణించిన కవి కలానికి మరణం ఉండదు, నిదర్శనమే శ్రీ పురందరదాసుల కీర్తనలు ఈనాటికి తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవాలలో వినిపిస్తూనే ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మారెడ్డి అనంతరెడ్డి,కోరే సురేంద్రనాథ్, రిటైర్డ్ రోటరీ ప్రెసిడెంట్ చప్పిడి వీరయ్య, లక్ష్మారెడ్డి,బండారు బ్రహ్మయ్య, షేక్ కరిముల్లా తన్నీరు నాగేశ్వరరావు, రిటైర్డ్ టేలిఫోన్ ఏ ఇ ఆంజనేయులు, చెన్నుపల్లి పవన్ కొత్తమాసు లక్ష్మీ, చిన్ని సుజాత, మరిపూడి పవన్, పసుమర్తి సామేలు, అలాగే శ్రీ దాస భారతీయ జానపద కళాక్షేత్రం సభ్యులు పాల్గొన్నారు

# తెలుగుజాతి ముద్దు బిడ్డకు ఘన నివాళి



**వేటపాలెం, జనవరి 18, ప్రభాతవార్త**

తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలు ప్రపంచానికి చాటిన తెలుగు జాతి ముద్దు బిడ్డ విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ ఎన్టీ రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య, యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ వేటపాలెం రామన్నపేట నందు గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు రాజకీయాల్లో ప్రజానాయకుడిగా విశిష్ట గుర్తింపు పొందిన ఎన్టీఆర్ కు నివాళులర్పించడం ఎంతైనా అవసరం అన్నారు. తన అపార ప్రతిభతో ప్రజా సేవ తప్ప సాధించిన విజయాలు ఆయన మరణానంతరం కూడా ప్రజల హృదయాల్లో పెరుగుతూనే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట గ్రామ పార్టీ అధ్యక్షులు ఉమ్మడి శివశంకరరావు, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షులు గుత్తి రామాంజనేయులు, పందిళ్ళపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు బాలచంద్ర, నాసిక వీరభద్రయ్య, గొల్లప్రోలు కృష్ణ, గోపి కార్ ట్రావెల్స్ గోపి, కృష్ణ ప్రసాద్, పార్టీ అభిమానులు, జనసేన పార్టీ నాయకులు, బీజేపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

### చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడికి స్మృతాయంజలి అర్పించిన రజియా, మస్తాన్‌బి



**పామూరు, జనవరి 18, ప్రభాతవార్త**

పామూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు రజియా సయ్యద్, మస్తాన్‌బి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సినీ లోకంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శం, ఆయన వేసిన బాట అనుసరణీయమని తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఘనుడు నందమూరి తారక రామారావు అని అన్నారు.

